ఘనంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

2



నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 23, మార్చి 2026 | పేజీలు:4

# రండ రాజకీయాలు మానుకో!

- పెబ్బేరు సంత స్థలంలో దేవుడు పోయి మనుషులయ్యారు
- కర్వేన రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన బాధితులకు మెడికల్ కళాశాల ప్రాంగణంలో కేటాయింపులెలా?
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై ఎమ్మెల్యే మేఘారెడ్డి ఘాటు వ్యాఖ్యలు

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 22:

పెబ్బేరు సంత స్థలంలో దేవుడు పోయి మనుషులను చేశారని ఎమ్మెల్యే మేఘారెడ్డి విమర్శించారు. పెబ్బేరులో వంద ఏళ్ల చరిత్ర కలిగిన వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధి కోసం సర్వే నంబర్ 392 లో 15 ఎకరాలు, 405లో 15.19 ఎకరాల ఇనాం భూమి ఉండేదని ఆయన చెప్పారు. ఆదివారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి లో తులసి వనంలో గంజాయి మొక్కలాగా నిరంజన్ రెడ్డి ఒక పర్యాయం ఎమ్మెల్యేగా పనిచేసే సంపదను దోచుకున్నాడని అలాంటి వ్యక్తి నీతులు వల్లించడం హాస్యాస్పదమన్నారు. వేణుగోపాల స్వామి ఆలయ భూములకు నిరంజన్ రెడ్డి వకీలుగా ఉండి భూములను కాపాడేది పోయి కొల్లగొట్టే ప్రయత్నం చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కాస్రా పహాని లో వేణుగోపాల స్వామికి బదులు మనిషిని చేసి భూములు స్వాధీనం చేసుకునే ప్రయత్నం జరిగిందని చెప్పారు. ఉమ్మడి జిల్లా ఉన్న సమయంలో నాటి ఆర్డిఓ దేవాలయ భూములు అంటూ ప్రొసీడింగ్ విడుదల చేయగా, ఆ తర్వాత గద్వాల ఆర్డిఓ పూజారులు హక్కుదారులంటూ ఓఆర్సి ఇచ్చారని గుర్తు చేశారు. వ్యవసాయానికి ఇస్తే ఆదాయం రాదని నాటి పెబ్బేరు పెద్దలు ఏటా 10 లక్షలు పూజారులకు ఇచ్చేలా ఒప్పందం చేసి ఆ భూమిని సంతకు ఇచ్చారని అది 2018 వరకు సాఫీగా జరుగుతున్న క్రమంలో రండ రాజకీయాలు చేసే నిరంజన్ రెడ్డి ఆ భూమిని చెరబట్టే ప్రయత్నంలో దొంగ వారసులను సృష్టించారని దుమ్మెత్తి పోశారు. కర్వేన రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన బాధితులకు ప్రత్యామ్నాయంగా మెడికల్ కళాశాల ఎదుట విలువైన 20 ఎకరాల భూమి కేటాయించి దొబ్బేశాడని విమర్శించారు. మెడికల్ కళాశాల సమీపంలో ఇంటిగ్రేటెడ్ కళాశాల నిర్మించేందుకు తాము ముందుకు వెళుతుంటే మెడికల్ కళాశాల విద్యార్థులకు అన్యాయం జరుగుతుందంటూ పెడ బొబ్బలు పెడుతూ అడ్డుకునే ప్రయత్నం చేసే కంటే భూములు కోల్పోయిన రైతుల పేరిట 500 మంది బినామీలకు ఇచ్చిన ప్రొసీడింగులు వెనక్కి ఇప్పించాలని సవాలు చేశారు. ఊరు, ప్రాంతం కాని వాడికి ఇక్కడ రాజకీయాలు చేసే అర్హత లేదని ఇక్కడి స్థానికులమే రాజకీయాలు చేస్తామంటూ విమర్శించారు. తమపై లేనిపోని రెండో మాటలు మాట్లాడుతూ రాజకీయ పబ్బం గడపొద్దని హితవు పలికారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి, పీసీసీ జనరల్ సెక్రటరీ నందిమల్ల యాదయ్య, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, డిసిసి ఉపాధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి పట్టణంలో ఘనంగా నిర్వహించిన తెలంగాణ మన ముదిరాజ్ ప్రజాప్రతి నిధుల సన్మానం

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చ్ 22

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ సంగారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి నియోజకవర్గ ప్రజాప్రతి నిధులకు ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు హాజరైనారు.

సన్మాన గ్రహీతలు మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ మున్సిపల్ చైర్మన్ సదాశివపేట, వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు, గారెల గౌరీదేవి తుల్జారాం కౌన్సిలర్ , సాతాని శ్రీశైలం కౌన్సిలర్ , గోపన్న గారి వెంకటరమణ కౌన్సిలర్ , జి. సంగీత మహేష్ కౌన్సిలర్ పుల్లంగారి హరిప్రసాద్ సర్పంచ్, బక్కమంజుల బలరాం సర్పంచ్ , నాగ్సాన్పల్లి సత్యనారాయణ సర్పంచ్ , నాయికోటి లావణ్య మధు సర్పంచ్, బల్ రామ్ అనిత శ్రీనివాస్ సర్పంచ్ లను ముదిరాజ్ సంఘం సభ్యులందరూ కలిసి ఘనంగా సన్మానించారు.

ఇట్టి కార్యక్రమం ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్, అధ్యక్షులు తెనుగు జనార్ధన్ మరియు ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, ఆర్థిక కార్యదర్శి వీర్నాలా ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది.



ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులిమామిడి రాజు మాట్లాడుతూ మన సంఘం సభ్యులు చెప్పిన విధంగా ముదిరాజులను బిసి( డి )నుండి బిసి (ఎ )లోనికి మార్చడానికి మనమందరం కలిసి మన మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ద్వారా మన గౌ.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలియపరుస్తామని అన్నారు. అదేవిధంగా మన సంఘాల నిర్మాణాల కొరకు ప్రతి మండలాల్లో గాని, పట్టణాలలో గాని ముదిరాజ్ సంఘం భవనాల నిర్మాణల కొరకు కృషిచేస్తానని అన్నారు. అదేవిధంగా కోకాపేటలో గత ప్రభుత్వం ముదిరాజులకు కేటాయించిన 5 ఎకరాలలో ముదిరాజ్ భవన నిర్మాణం కొరకు రాష్ట్ర నాయకులతో మాట్లాడి కృషి చేస్తానని ఈ సభాముఖంగా తెలియపరిచారు.

ఇట్టి కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి రామక్రిష్ణ కుల పెద్దలు రాములు, బొట్టు వెంకన్న, కొట్లాపూర్ శ్రీనివాస్, తీర్మల్, రాంచందర్, అంజయ్య, యువనాయకులు రమణ, సాయి, నందు, భువన్, ఎస్ వి శ్రీనివాస్, బస్వరాజ్, రాజేష్, అభిలాష్ , సుధాకర్, లింగం, పవన్ సాయి భాష మొదలగు వారు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

## -పార్టీ విధేయులకే అధిష్టానం పట్టం కట్టింది

## -బాధ్యతలు చేపట్టిన జిల్లా కమిటీ కార్యవర్గం

## -నియామక పత్రాలు అందజేసిన డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు 32 మందితో కూడిన జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఏర్పాటు చేసి పార్టీ చేపట్టనున్న ఆరు నిర్ణయాలపై తీర్మానించారు. జిల్లా కేంద్రంలో నూతన డిసిసి కార్యాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రతిపాదించారు. ఆ తర్వాత ప్రతి మండల కేంద్రంలో కూడా కార్యాలయాలు ఏర్పాటు చేసి ప్రతి బూతు స్థాయిలో కాంగ్రెస్ జెండా ఎగరవేసేలా పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని తీర్మానించారు. వచ్చేనెల డిసిసి కార్యాలయ నిర్మాణం కోసం పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను ఆహ్వానించనున్నట్లు వారు తెలిపారు. ఈ నెలాఖరులోపు మండల పార్టీ అధ్యక్షులు నిర్ణయానికి జిల్లా కమిటీ మెంబర్లను నియమించనున్నట్లు వారు తెలిపారు. ఏప్రిల్ 5 లోపు మండల కమిటీలు పూర్తిచేసుకుని ఏప్రిల్ 30 లోపు అన్ని గ్రామాల కమిటీలను పూర్తి చేస్తామని చెప్పారు. జిల్లా కమిటీలో బాధ్యతలు చేపట్టిన వారికి అత్యంత ప్రాధాన్యత ఉండనుందని వారు చెప్పారు. బాధ్యతలు చేపట్టి పార్టీకి పనిచేయని వారిని తొలగించి వారి స్థానంలో నూతన వ్యక్తులను నియమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, మునిసిపల్ చైర్మన్ మాధవి రమేష్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి, తిరుపతయ్య, నాయకులు శంకర్ ప్రసాద్, బ్రహ్మచారి, శ్రీహరి రాజు, కోళ్ల వెంకటేష్, చీర్ల జనార్దన్ సాగర్,వాకిటి ఆదిత్య, పర్వతాలు, యాదగిరి, పాండు సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పార్వతీపరమేశ్వరుల కళ్యాణం

మాటేడు,తొర్రూర్ రూరల్ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 22:



తొర్రూర్ మండలం, మాటేడు గ్రామంలో అతి పురాతనమైన కాకతీయులు నిర్మించిన శ్రీ రాధా వేణుగోపాలస్వామి, శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో.. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పార్వతీపరమేశ్వరుల కళ్యాణం.. అంగరంగా వైభవంగా వేదపండితులు, దేవాలయ కమిటీ చైర్మన్లు, సభ్యులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా జరిగింది. కళ్యాణం అనంతరం పార్వతీపరమేశ్వరులు ఊరేగింపుగా గ్రామంలో తిరగడంతో ప్రజలు అధిక సంఖ్యలో మంగళ హారతులతో స్వామివారికి సమర్పించి దీవెనలు అందుకున్నారు.

# సీఎంఆర్ఎఫ్ సాయం పేదలకు వరం



## -పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 22

సీఎంఆర్ఎఫ్ సాయం పేదలకు వరం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 44,పట్టణానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు రూ.20,20,500 లక్షల విలువచేసే చెక్కులను ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు.తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్,ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు.నిరుపేదల వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా అందిస్తున్న సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నిరుపేదల ఇబ్బందులు గుర్తించి సీఎంఆర్ఎఫ్ సాయం తక్షణ మంజూరుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ప్రకటించారు. పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం వినూత్నమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్ ముద్దసాని సురేష్, నాయకులు పింగిలి ఉష,ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, ముద్దం విక్రమ్ రెడ్డి,బసన బోయిన రాజేష్ యాదవ్,ముద్దం మహబూబ్ రెడ్డి, ప్రతి కంఠం దేవేందర్ రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ఫైన్ ఆర్ట్స్ డెవలప్ మెంట్ కమిటీ డైరెక్టర్ గా యశ్వంత్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్




తెలంగాణ సారస్వత పరిషత్, ఆఫ్రికా ఇండియా ఎకానమీ ఫౌండేషన్ వారు హైదరాబాదులో నిర్వహించిన డ్యాన్స్ కాంపిటీషన్ లో వనపర్తికి చెందిన యశ్వంత్ మాస్టర్ నియమితులయ్యారు. అనంతరం వనపర్తి జిల్లా ఫైన్ ఆర్ట్స్ డెవలప్ మెంట్ కమిటీ డైరెక్టర్ గా యశ్వంత్ మాస్టర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. లలిత కళల పట్ల యశ్వంత్ మాస్టర్ కు ఉన్న మక్కువ గత కొన్ని సంవత్సరాలుగా కళా రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి గతంలో అనేక రాష్ట్రాలలో వివిధ డ్యాన్స్ పోటీలలో పాల్గొని కనబరిచి అవార్డులు అందుకున్నట్లు ఫౌండేషన్ ఉన్నత స్థాయి ప్రతినిధులు ప్రకటించారు. అనంతరం యశ్వంత్ మాస్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని గ్రామీణ క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లడమే తన లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఈఎఫ్ ఫౌండర్ డాక్టర్ ఎం. ఖతిర్ వెల్, జాతీయ డైరెక్టర్ డాక్టర్ రేవతి ప్రసాద్, స్టేట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ కే సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.